APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | శుక్రవారం | 03 ఏప్రిల్ 2026 | సంపుటి : 17 | సంచిక : 206 | పేజీలు : 12 | వెల : 5/-



## రాజధానిలో రాకాసి దోమలు!
దోమతెరతో ఎమ్మెల్యే నిరసన
2లో

## రిపోర్టర్లు కావలెను
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు
**96765 49223**
నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

# అమరావతికి ఆమోదముద్ర



### రాజ్యసభలోనూ ఏకగ్రీవం.. రాష్ట్రపతి ఆమోదం తర్వాత చట్టబద్ధత

- బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
- రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల
- బిల్లుకు మద్దతు పలికిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు
- రాజ్యసభలో 17 మంది సభ్యులు బిల్లుపై తమ అభిప్రాయం వెల్లడి
- చర్చ సమయంలో గ్యాలరీలో పలువురు ఏపీ ప్రజాప్రతినిధులు
- ఈ విజయం రాజధాని రైతులదే అన్న సీఎం చంద్రబాబునాయుడు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత

మిగతా 2వ పేజీలో...



## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

- ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్‌ను ఆడుకోండి!

- సోషల్ మీడియాలో ప్రభుత్వ మోసాలను ఎండగట్టండి
- ఆరు గ్యారంటీల అమలులో జాప్యాన్ని నిలదీయండి
- నిరుద్యోగ భృతిపై నిరుద్యోగులు తమ గళం విప్పండి
- రైతు పథకాలపై రైతులు సర్కారును కడిగేయండి
- పార్టీ శ్రేణులు, ప్రజలకు బీఆర్ఎస్ నేత హరీష్‌రావు పిలుపు

**సంగారెడ్డి, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...



### పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు
- ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే
- వికృతత్వాన్ని బయట పెట్టుకున్న కిషన్ రెడ్డి
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2లో

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్టును వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాళేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు

మిగతా 2వ పేజీలో...



## బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం

- ఐదేళ్ల చిన్నారి దారుణ హత్య
- చంపి చెరువు కట్టపై పడేసిన దుర్మార్గులు

**నారాయణపేట, నీలగిరివార్త :**
జిల్లాలోని బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది. కేవలం ఐదు సంవత్సరాల వయసున్న చిన్నారి తేజశ్రీని గుర్తు తెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. డెడ్ బాడీని చెరువు కట్టపై పడేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా గ్రామంలో

మిగతా 2వ పేజీలో...

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం.. కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత

**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం

మిగతా 2వ పేజీలో...






## సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

- 2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం
- తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**రంగారెడ్డి, నీలగిరివార్త :**
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన

మిగతా 2వ పేజీలో...

## నెలాఖరుకు రెండో విడత ఇళ్లు

- పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టీకరణ



**రంగారెడ్డి, నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం రెండో విడతకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం మేడిగాయి పల్లి పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పథకంపై స్పష్టతనిచ్చారు. ఈ నెలాఖరులోగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పునకేటాయించారు. చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి కావచ్చాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారులకే మేలు చేకూర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఏప్రిల్ నెలాఖరులోగా రెండో విడతకు

మిగతా 2వ పేజీలో...

## పర్సంటేజీల ప్రకారమే 'షో'లు

- నేటి నుంచే ఈ విధానం అమలు
- 23 సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాల ప్రకటన



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. మల్టీప్లెక్స్ తరహాలో పర్సంటేజీ విధానంలోనే సినిమాలను ప్రదర్శించాలని హైదరాబాద్‌లోని 23 సింగిల్‌స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఏప్రిల్ 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఎగ్జిబిటర్లకు రెవెన్యూ షేర్ ఇలా.. సినిమా ప్రదర్శితమైన తొలివారం 60శాతం, రెండో వారం 50 శాతం, మూడోవారం 40 శాతం. ఈ మేరకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటన విడుదల చేసింది. 23 మంది ఎగ్జిబిటర్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఇటీవల సంప్రదించి.. తెలంగాణలోని పలువురు అగ్రశ్రేణి డిస్ట్రిబ్యూటర్లతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి థియేటర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో ఉన్న ప్రీమియం థియేటర్లని,వాటిలో ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలున్నాయని, అయితే ఈ థియేటర్ల నిర్వహణకు చాలా ఖర్చవుతోందన్నారు. ప్రస్తుత అద్దె విధానంతో వారు మనుగడ సాగించలేక పోతున్నామని తెలిపారు. పర్సంటేజీ ప్రాతిపదికన సినిమాలను

మిగతా 2వ పేజీలో...



## 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు
- అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు

2లో

## వంటలోడు వెర్రి వేషాలు!
- క్యాటరింగ్ పేరుతో దగుల్బాజీ పనులు
- ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

2లో

## చికెన్ కిలోకు రూ.40 మార్జిన్ !

- కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారు
- బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కోఆర్డినేషన్ కమిటీ వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
చికెన్ రేటు మార్జిన్ విషయంలో చికెన్ రిటైల్‌షాపు వ్యాపారులు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని బ్రాయిలర్ ఇంటిగ్రేషన్ కోఆర్డినేషన్ కమిటీ తెలిపింది. రిటైల్ షాపుల ఆరోపణలపై హైదరాబాద్ సోమాజిగూడాలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు

మిగతా 2వ పేజీలో...

## ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

- వ్యక్తిగత వాహనాల వల్లనే రద్దీ
- గ్రూప్ ప్రయాణాలతో రద్దీ తగ్గుతుందని వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృధా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్, శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని

మిగతా 2వ పేజీలో...

# 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24నుంచి జూన్ 11 వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

# వెలుగుమట్ల కేసులో పోలీసుల దూకుడు

**పేదల నుంచి డబ్బు వసూలు చేసిన ఏడుగురి అరెస్ట్**



**ఖమ్మం, నీలగిరివార్త :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో పేదలను దోచుకున్నారంటూ ఏడుగురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేశారు. భూములు ఇప్పిస్తామంటూ నిరుపేదలను లక్షల్లో మోసం చేశారంటూ బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిని అరెస్టు చేశారు. నిరుపేదల నుంచి ఆ దళారీలు దోచుకున్న డబ్బును రికవరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. నగదు వసూళ్లకు పాల్పడిన వారంతా ఆ సొమ్ముతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేకునేందుకు చట్టపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. భూదాన్ భూములు ఇప్పిస్తామంటూ మొత్తం 1,549 మంది నిరుపేదలను దళారీలు మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ నగదు రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. రాత్రికి రాత్రే భారీ వాహనాలతో వందల ఇళ్లను కూలగొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ మేరకు అక్కడ పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, భూదాన్ భూములను పలువురు ఆక్రమించారని స్థానిక మంత్రులు ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెప్పిన విధంగానే పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. అయితే, భూదాన్ భూములను ఇప్పిస్తామని చెప్పి గతంలో పేదల నుంచి నిందితులు లక్షల వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రాజధానిలో రాకాసి దోమలు!

**దోమతెరతో ఎమ్మెల్యే నిరసన.. ప్రభుత్వానికి తెలిసేలా ఆందోళన**



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలో దోమల సమస్యను ప్రభుత్వానికి తెలియచేసేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వినూత్నంగా రంగంలోకి దిగారు. దోమల బాధకు వ్యతిరేకంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. దోమ తెర ధరించి, ఫాగింగ్ యంత్రంతో అసెంబ్లీ వద్దకు వచ్చారు. అనుమతి లేదని ఎమ్మెల్యేను మార్షల్స్ అడ్డుకున్నారు. ఆయన వద్ద నుంచి దోమ తెర లాక్కునేందుకు యత్నించారు. దీంతో మార్షల్స్‌పై సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరగని సమయంలో కొత్త నిబంధనలు ఎక్కడివని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ దోమల తీవ్రతకు ప్రజలు హైదరాబాద్ నుంచి పారిపోతున్నారని వ్యాఖ్యానించారు. దీనివల్ల నగరం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని చెప్పారు. దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వంటలోడు వెర్రి వేషాలు!

- క్యాటరింగ్ పేరుతో దగుల్బాజీ పనులు
- ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
చేసేది క్యాటరింగ్ పనే ఐనా..చాటుమాటుగా కంత్రీ పనులు చేస్తున్నాడో కేటుగాడు. ఫంక్షన్లకు క్యాటరింగ్ ఫుడ్ సప్లై చేస్తూ.. ముందుగా మాట్లాడుకున్న దాని కంటే అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. ఎందుకుని ప్రశ్నిస్తే ఫంక్షన్లో దొంగచాటుగా మహిళల ఫొటోలు తీసి.. మార్ఫింగ్ చేసి వేధిస్తున్నాడు. సికింద్రాబాద్ అడ్డాగా క్యాటరింగ్ చాటున కంత్రీ పనులకు పాల్పడుతున్న కేటుగాడిని పోలీసులు పట్టుకున్నారు . సికింద్రాబాద్ పరిధిలోని మోండా మార్కెట్‌కి చెందిన వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్ స్థానికంగా క్యాటరింగ్ బిజినెస్ చేస్తున్నాడు. మీటింగ్‌లు, ఫంక్షన్లకు ఫుడ్ సప్లై చేయడమే కాకుండా, వడ్డించేందుకు క్యాటరింగ్ బాయ్స్‌ను కూడా సప్లై చేస్తుంటాడు. మోండా మార్కెట్‌లో నివసిస్తున్న ఓ వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ కోసం అంజి కిరణ్ వద్ద క్యాటరింగ్ ఆర్డర్ ఇచ్చాడు. ఆర్డర్ బుకింగ్ సమయంలోనే ప్లేట్ భోజనానికి ఎంత ఛార్జ్ అవుతుంది? ఎన్ని ప్లేట్లు తెస్తారు? ఎంతమంది క్యాటరింగ్ బాయ్స్ వస్తారు? వాళ్లకు ఎంత ఇవ్వాలి? అనేది మాట్లాడుకున్నారు. తీరా ఫంక్షన్ ముగిసిన తర్వాత అంజి కిరణ్ అదనంగా బిల్లు వేశాడు. ఏవేవో ఛార్జీల పేరుతో అదనంగా డబ్బులు డిమాండ్ చేశాడు. ఎందుకు ఇవ్వాలి అని అడిగితే గొడవ పెట్టుకున్నాడు. అసభ్యంగా దూషించాడు. ఫంక్షన్ జరుగుతున్న సమయంలో ఫంక్షన్‌కి అటెండ్ అయిన మహిళల ఫొటోలు తీశానని? వాటిని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్‌మెయిలింగ్‌కి దిగాడు. దీంతో బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. అంజి కిరణ్‌పై ఫిర్యాదు చేశారు. వన్నూరు స్వామి అలియాస్ అంజి కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. ఇదే తరహాలో పలు చోట్ల బెదిరింపులకు, వేధింపులకు, బ్లాక్‌మెయిలింగ్‌కు దిగినట్లు గుర్తించారు పోలీసులు. గతంలో ఇలాంటివే రెండు కేసులు కూడా నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. అంజి కిరణ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.


# పెళ్లి చేసుకున్న నెలకే నవ వధువు ఆత్మహత్య

**కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నవవధువు ఆత్మహత్య కలకలం రేపుతోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న నెల రోజులకే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణానికి పాల్పడింది. 2020లో సోషల్‌మీడియా ద్వారా బీహార్‌కు చెందిన ఇషికా యాదవ్, మధ్యప్రదేశ్‌కు చెందిన నీరాజ్ బన్సల్‌కు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఫిబ్రవరి 20న పెద్దల సమక్షంలో ఇరువురూ వివాహం చేసుకున్నారు. మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్‌లోనీ ఓ అపార్ట్‌మెంట్‌లో ఇషిక, నీరజ్ నివాసముంటున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ భార్యాభర్తలు ఇద్దరూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా అదనపు కట్నం విషయంలో ఇరువురి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. భర్త వేధింపులు తట్టుకోలేక తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఇషిక ఆత్మహత్య చేసుకుంది. భర్త ఇచ్చిన సమాచారంతో మియాపూర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతు రాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# సంపులో పడి చిన్నారి మృతి



**హైదరాబాద్, నీలగిరివార్త :** నార్సింగిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గండిపేటలో ఎనిమిది నెలల పసికందు సంపులో పడి మృతి చెందింది. ఆడుకుంటూ ఇంటి బయటికి వచ్చిన చిన్నారి ప్రమాదవశాత్తు సంపులో పడిపోయింది. వెంటనే గమనించిన తల్లిదండ్రులు సంపు దగ్గరకు వెళ్లేలోపే నీటిలో మునిగిపోయింది. సంపులో నుంచి చిన్నారిని బయటకు తీసిన తల్లిదండ్రులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీగా విలపించారు. పొట్ట చేత పట్టుకుని మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు వచ్చిన చిన్నారి తల్లిదండ్రులు.. గండిపేటలో జీవనం సాగిస్తున్నారు. అప్పటి వరకు ఆడుకుంటున్న తమ చిన్నారి ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

- ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే
- వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్దాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు. క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజాధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని వ్యాఖ్యనించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని, దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే ' అని వెల్లడించడం మీ కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడిన దాన్ని సమర్థించకపోగా ఉల్టా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డాడని హరీష్‌రావు విమరించారు. 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని రిప్రెజెంట్ చేయకుండా సప్రెస్ చేస్తుండటం సిగ్గుచేటని పేర్కొన్నారు.


# అమరావతికి ఆమోదముద్ర

**మొదటిపేజీ తరువాయి..**

పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజ కీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనం దాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లుపై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు.

## ఈ విజయం రాజధాని రైతులదే

**ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం చంద్రబాబు**



పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృ దయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

# కాంగ్రెస్‌ను ఆడుకోండి!

**మొదటిపేజీ తరువాయి..**

సీనియర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీయాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బసిరెడ్డిపల్లిలో తీవ్ర విషాదం

**మొదటిపేజీ తరువాయి..**



కలకలం రేగింది. చిన్నారి డెడ్ బాడీని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నారాయణపేట జిల్లా బసిరెడ్డిపల్లికి చెందిన అంజి, శిరీష దంపతులకు ఇద్దరు సంతానం. ఒక పాప, ఒక బాబు ఉన్నారు. తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. వారి వెంట బాబును తీసుకెళ్లారు. కూతుర్ని మాత్రం వారి తల్లిదండ్రుల దగ్గర ఉంచేశారు. దాంతో అవ్వా తాత.. చిన్నారి తేజశ్రీని జాగ్రత్తగా చూసుకుంటున్నారు. మరోవైపు చిన్నారి తేజశ్రీ కూడా అవ్వా, తాత దగ్గర బాగానే పెరుగుతోంది. రోజూ అంగన్‌వాడీకి వెళ్లడం.. తర్వాత తోటి పిల్లలతో ఆడుకుంటూ ఉండేది. అంతా బాగుంది అనుకున్న తరుణంలో గ్రామంలో కలకలం రేగింది. ఎండాకాలం కావడంతో గ్రామాల్లో ఆరుబయట నిద్రించడం ఆనవాయితీ. రాత్రి అవ్వ తాతతో కలిసి తేజశ్రీ బయట నిద్రించింది. కానీ అర్ధరాత్రి సమయంలో అమ్మాయి వారి పక్కలో లేకపోవడంతో వృద్ధ దంపతులు కంగారు పడ్డారు. గ్రామస్థుల సహాయంతో గ్రామంలో వెతుకగా చెరువు కట్టపై చిన్నారి విగతజీవిగా పడి ఉంది. అది చూసిన గ్రామస్తులు హుటాహుటిన నారాయణపేట రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసు జాగిలాలతో సంఘటన స్థలాన్ని పరీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

# చికెన్ కిలోకు రూ.40 మార్జిన్ !

**మొదటిపేజీ తరువాయి..**



రామిరెడ్డి, బాలసుబ్రహ్మణ్యన్, రాజిరెడ్డి మాట్లాడారు. చికెన్ లైవ్ రేట్‌తో పాటు రిటైల్ ధరలను పేపర్ ద్వారా ప్రకటనలు ఇస్తున్నామని తెలిపారు. కొన్నేళ్లుగా కిలోకు రూ.40 మార్జిన్ ఇస్తున్నామని, కరోనా సమయంలో కూడా అంతే ఇచ్చామని తెలిపారు. బంద్‌లో ఉన్న వ్యాపారులు కిలోకు రూ.30 అడుగుతున్నారని... తాము 40 ఇస్తున్నామన్నారు. కొందరు కావాలనే వ్యాపారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు నష్టాల్లో ఉన్నా కస్టమర్ పై భారం పడకుండా రేటును నిర్ణయిస్తున్నామని తెలిపారు. రిటైల్ వ్యాపారులతో తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని, వారికి వస్తున్న మార్జిన్ పై వివరించి చెబుతామన్నారు. మరోవైపు చికెన్‌పై మార్జిన్ పెంచి, న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రిటైల్ చికెన్ షాప్స్ అసోసియేషన్ చేస్తున్న బంద్ రెండో రోజుకు చేరుకుంది. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రకటిస్తున్న రిటైల్ అసోసియేష్ సభ్యులు.. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ పెంచే వరకూ నిరవధిక బంద్పాటిస్తామని హెచ్చరించింది. చికెన్‌పై మార్జిన్ ఇవ్వకపోవడం పౌల్ట్రీ కంపెనీల తీరుకు నిరసనగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల 26 శాతం ఉన్న మార్జిన్ ను పౌల్ట్రీ కంపెనీలు16 శాతానికి తగ్గించాయని, దీనివల్ల చికెన్ షాపుల నిర్వాహకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**




పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

**మొదటిపేజీ తరువాయి..**



చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు. రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు. కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమిషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

**మొదటిపేజీ తరువాయి..**



రాష్ట్రం లోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

**మొదటిపేజీ తరువాయి..**



ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసు కుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

# నెలాఖరుకు రెండో విడత ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి..**



సంబంధించిన మార్గదర్శకాలు, ఎంపిక జాబితాపై అధికారులు కసరత్తు పూర్తి చేయనున్నారు. తమ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా, కోటి మంది మహిళలను 'కోటీశ్వరులుగా' తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం 'ఇంటిగ్రేటెడ్ భూభారతి' పోర్టల్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇది ప్రజలకు భూమికి సంబంధించిన అన్ని హక్కులను భద్రపరుస్తుందని వివరించారు. భూమి రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశం అన్నారు.

# ట్రాఫిక్ జంఝాటంపై పోలీసుల సర్వే

**మొదటిపేజీ తరువాయి..**

వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-ఎ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పర్సంటేజీల ప్రకారమే 'షో'లు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రదర్శిస్తామన్న తమ ప్రపోజల్‌ను డిస్ట్రిబ్యూటర్లు అంగీకరించారని చెప్పారు. శశిధర్ రెడ్డి మాత్రమే నిర్మాతలు, ఇతర భాగస్వాములతో మరింత చర్చించి, ఆ తర్వాత అభిప్రాయం చెబుతామన్నారని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్‌లలో సినిమాలను కేవలం శాతం ప్రాతిపదికనే ప్రదర్శిస్తామని, ఇది విడతల వారీగా జరుగుతుందని ఎగ్జిబిటర్లు తెలిపారని ఫిల్మ్ ఛాంబర్ ప్రకటనలో పేర్కొంది. మార్చి 11న బెంగళూరులో జరిగిన దక్షిణ భారత ఎగ్జిబిటర్ల సమావేశం లోనూ దీనిపై ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. మన తెలుగు రాష్ట్రాలు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల సింగిల్ స్క్రీన్‌లు పర్సంటేజీ విధానాన్ని మాత్రమే అనుసరిస్తున్నాయి. సింగిల్ స్క్రీన్‌ల మనుగడ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని డిస్ట్రిబ్యూటర్లు, సినీ నిర్మాతలకు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. రెంటల్ విధానానికి బదులు పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన కోసం ఎప్పటి నుంచో ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 23 థియేటర్ల యాజమాన్యాలు ముందడుగు వేశాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త
NEELAGIRI VARTHA TELUGU DAILY
శుక్రవారం
03 - ఏప్రిల్ - 2026


## వినాయక్ నగర్ చౌరస్తాలో భక్తి భావం వెల్లివిరిసింది.

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపతో, శ్రీ నెట్ షాప్ ఆధ్వర్యంలో బాటసారులకు మరియు స్థానిక ప్రజలకు చల్లని మజ్జిగ మరియు పానకం పంపిణీ చేయడం జరిగింది. ఈ ఎండ వేడిలో ప్రజల దాహాన్ని తీరుస్తూ, సేవా దృక్పథంతో. ఈ యొక్క కార్యక్రమంలో మురహరి,హరీష్, శ్రీకాంత్ గౌడ్ శ్రీకాంత్,జగన్,మధు,నిధా,రవి,అశోక్, తదితరులు పాల్గొన్నారు





## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాపాలన

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు 24 వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం రామాలయం వద్ద గురువారం నాడు ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న వివిద శాఖల ఉద్యోగులు వార్డు ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు వివరించి వివిధ ప్రభుత్వ శాఖల నుండి చేస్తున్న సేవలను తెలియజేశారని చెప్పారు. తమ వార్డులో ఎక్కువగా పేద ప్రజలు వున్నారని, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరసనబోయిన నాగయ్య, రెడమల్ల సన్ని, నూతి మల్లేష్, పిల్లల ఉపేందర్, షేక్ షరీఫ్, ఎల్గూరి అంజయ్య, ఏశబోయిన సరిత, వార్డు అదికారి రామకృష్ణ, జవాను క్రము, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




# భారీ అగ్నిప్రమాదం









### దేవునిపల్లి లో భారీ అగ్నిప్రమాదం
### కార్పెంటర్ షాపులో ఫర్నిచర్ దగ్ధం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**


అకస్మాత్తుగా మంటలు వ్యాపించి ఫర్నిచర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. అలాగే షాప్? పైన ఉన్న ఇల్లు కూడా ధ్వంసమైంది. ఈ ఘటన కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దేవునిపల్లి గ్రామంలోని 12వ వార్డులో వడ్ల బాల్?చంద్రం 30ఏళ్లుగా తన కుమారులతో కలిసి ఇంటి కింద భాగంలో కార్పెంటర్ షాపు నడుపుతూ పైన ఉంటున్నారు. రోజు మాదిరిగానే బుధవారం రాత్రి పనులు ముగించుకుని ఇంట్లోకి వెళ్లారు. గురువారం తెల్లవారుజామున 4:30 సమయంలో పొగ రావడాన్ని బాల్?చంద్రం గమనించాడు. కాసేపటికే మంటలు వ్యాపించడంతో ఎదురుగా ఉన్నవాళ్లు చూసి అప్రమత్తమయ్యారు. అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఇంట్లో ఉన్నవాళ్లు కిందకు వచ్చారు. ఇంట్లో ఉన్న ముఖ్యమైన సామగ్రిని కిందకు తెచ్చారు. ఈ క్రమంలో బాలచంద్రం భార్య శారదకు మంటల ధాటికి చేతికి, కాలికి స్వల్ప గాయాలయ్యాయి.కార్పెంటర్ షాపు లో ఫర్నిచర్ భారీగా ఉండటంతో మంటలు దట్టంగా వ్యాపించి ఫర్నిచర్, కార్పెంటర్ మిషన్లు కాలిపోయాయి. భారీగా మంటలు వ్యాపించడంతో ఇంటి పైభాగానికి మంటలు తగిలి ఇంటికి క్రాక్స్ ఏర్పడ్డాయి. ఫ్లోరింగ్ పగుళ్లు ఏర్పడ్డాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో నలుగురు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఫైరింజన్? సమయానికి రావడంతో పెనుప్రమాదం తప్పింది. మంటలు ఇంట్లోకి వ్యాపించి ఉంటే ప్రాణనష్టం సంభవించేదని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును జిల్లా ఫైర్ అధికారి సుధాకర్ పరిశీలించారు. మంటల ధాటికి ఇల్లు డ్యామేజీ జరగిందన్నారు. ఇంజినీర్ సలహా తీసుకున్న తర్వాతే ఇంట్లోకి రావాలని కుటుంబ సభ్యులకు సూచించారు. స్థానిక కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి అక్కడే ఉండి బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తమకు జీవనాధారమైన ఫర్నిచర్ షాపు దగ్ధం కావడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇటీవలే రూ.15 లక్షల విలువైన ఫర్నిచర్ తీసుకువచ్చి షాపులో ఉంచినట్టుగా పేర్కొన్నారు. అగ్నిప్రమాదంతో సుమారు రూ.60 లక్షల నుంచి 70 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలు అందరికీ అందాలి.

### ప్రజా పాలన కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన డివిజన్లో నిరుపేదలు సంక్షేమ పథకాలు అందాలని దరఖాస్తులు చేసుకున్న వారందరికీ అందకపోవడం వలన వారు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సి ఆర్ సి భవన్ లో జరిగిన వార్డు సభలో కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఎంతోమంది తమ స్థలంలో ఇల్లు నిర్మించుకుంటామని దరఖాస్తులు పెట్టుకుంటే అధికారులు వచ్చి పరిశీలించి వివరాలను కంప్యూటర్లో నమోదు ఆరు మాసాల క్రితం చేసుకున్న ఇంతవరకు ప్రొసీడింగ్ లు ఇవ్వలేదని జీరో కరెంట్ బిల్లు కొరకు సిఆర్సి భవన్లో దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది వరకు జీరో కరెంట్ బిల్లు రాలేదని అర్హులైన వారందరు మహానగర పాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సైట్ ఓపెన్ కావడం లేదని అధికారులు తెలియపరుస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రావడం లేదని తుఫాన్ వల్ల డివిజన్లోని డి కె నగర్ కుమ్మరి వాడలు మునిగిపోయిన వారందరికీ కుటుంబానికి 15000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని కొందరికి ఇచ్చి 26 మందికి ఇంతవరకు బ్యాంకులో డబ్బులు జమ కాలేదని నిత్యం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇట్టి విషయాలను వార్డు సభ ద్వారా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడి వినతి పత్రంలను వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్ సూపర్వైజర్ పి అశోక్ లకు అందజేశారు.




## ఇంధన ధరల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై.

### కేంద్రాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోకసభలో ప్రశ్నించారు. మార్కెట్ ఆధారిత ధరల విధానంతో రైతులపై అదనపు భారం పడుతోందని, సాగు ఖర్చులు పెరిగి రైతుల ఆదాయాలు దెబ్బతిం టున్నాయన్నారు. వ్యవసాయ రంగానికి ప్రత్యక్ష ఉపశమనం కల్పించే విధంగా ప్రత్యేక ధరలు లేదా సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వరంగల్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కేంద్రం తీసుకుంటున్న చర్యలు రైతులకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. పంటల రవాణా ఖర్చులు, ఎరువులు, యంత్రాల వినియోగం ఇంధనంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో ధరల పెరుగుదల రైతులను ఆర్థికంగా కుంగదీస్తోందని అన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ ఇంధన ధరలు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని, అవసరమైతే కేంద్రం పన్ను తగ్గింపుల ద్వారా జోక్యం చేసుకుంటుందని తెలిపారు. గతంలో ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం, ఇటీవల అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో రూ.10 చొప్పున సుంకం తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు.అయితే, ఈ చర్యలు సాధారణ వినియోగదారులకు మాత్రమే పరిమితమై రైతులకు ప్రత్యేక ఉపశమనం కల్పించలేదన్నారు. వరంగల్ జిల్లాలో ఇంధన ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ, రైతులపై వాస్తవ భారంలో పెద్ద మార్పు లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ అన్ని విభాగాల ఆధ్వర్యంలో.

## వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఆర్యవైశ్య మహాసభ కార్యాలయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం పాతవిడ్ బజార్లో ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది ఈ ప్రారంభోత్సవానికి జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుంచి వేసవి తీర్చేందుకు బీట్ బజార్ లో ఉండే కార్మికులు బాటసారిలు వ్యాపారులు అనేక రంగాల్లో పనిచేసే వర్కర్స్ కు ఈ మధ్య పంపిణీ చేపట్టడం జరుగుతోంది ప్రతి సంవత్సరం లక్ష మందికి టార్గెట్ చేసుకొని ఏర్పాటు చేయడం జరుగుతోంది దాతల సహకారంతో ఆర్యవైశ్య నాయకులు మహాసభలో ఉండబడే అన్ని విభాగాల నాయకత్వం కూడా ఈ కార్యక్రమంలో దాతలుగా నిలవడం కొంతమంది వాళ్ళ జ్ఞాపకార్థాలు అదేవిధంగా బర్త్డే లు పుట్టినరోజులు పెళ్లి రోజుల సందర్భంగా వారి వారి అకేషన్లను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమంలో దాతలుగా ఉంటున్నారు ఈ మధ్య పంపిణీ కాకుండా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన పరిస్థితి కూడా మహాసభకుంది అన్నదానాలు అన్ని వర్గాల ప్రజలకు హెల్త్ క్యాంపులు జాబ్ మేళాలు మహిళలకి అంతర్ జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు వీటన్నిటితో పాటు ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ ఈ మహాసభ అన్ని విభాగాల కమిటీలు పనిచేస్తూ ఉన్నాయి భవిష్యత్తులో కూడా ఈ సహాయ సహకారాలు ఇదేవిధంగా కొనసాగిస్తూ మన ఆర్యవైశ్య ఐక్యతకు దోహదపడాలని వారు అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బురద సత్యనారాయణ మాజీ కార్యదర్శి గుమ్మడి సత్యనారాయణ ఓలం సదాశివుడు . దాచేపల్లి సీతారాంఅల్లాడి వీరభద్రయ్య శ్రీరామ రవీందర్ పాల మురళీధర్ సోమ అశోక్ చిన్నారి సురేష్ యాదవ్ రవిబాబు రాజమణి మడి శాంబాబు మహంకాళి మూర్తి పెద్దిరాజు రేపాలహరి సుధాకర్ కాలేజ్ జయప్రకాష్ సుద్దాల రమేష్ గట్టు ధనలక్ష్మి సంపూర్ణ రహిత సుప్రియ రాజమణి వనజ అంజలి జ్యోతి వీరలక్ష్మి స్వర్ణలత తో పాటు తదితరులు పాల్గొన్నారు 1000మజ్జిగ అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని నిర్వాకులు తెలిపారు.



## కృష్ణ కాలనీలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు 19 గ్యాస్ సిలిండర్లు సీజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం నగరంలోని కృష్ణ కాలనీ ప్రాంతంలో గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారన్న సమాచారంతో లహరి ఫుడ్ క్యాటరింగ్ యజమాని సంతోష్ కుమార్ నివాసంలో తనిఖీలు చేపట్టారు ఈ దాడిలో రూ 47,500 విలువైన 19 డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేశారు టాస్క్ ఫోర్స్ సిఐలు జి బాబూలాల్ ,కే సుధాకర్ నేతృత్వంలో ఆపరేషన్ జరిగిందని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.



# పెద్దేవం గ్రామ పాలకవర్గం అభినందన సభ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రజలిచ్చిన పదవులతో ఎంత మేరకు మంచి సేవ చేసామనేదే ముఖ్యమని, ఆ సేవే పది కాలాలపాటు ప్రజల్లో గుర్తింపునిస్తుందని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా పాలకవర్గం గ్రామ ఆత్మీయ అభినందన సభ గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో గురువారం జరిగింది. ఈ గ్రామ ఆత్మీయ అభినందన సత్కార సభకు ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాన్ని భరత్ రామ్ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు హాజరై పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ సారధ్యంలో పార్టీ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా సర్పంచ్ వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, ఈ పాలకవర్గం కృషి చేసిందన్నారు. మీ అందరి అభినందనలు అందుకుంటున్న పెద్దేవం గ్రామ సర్పంచ్ వెంకట్రావు కి, వైస్ సర్పంచ్, రాష్ట్ర కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు శ్రీ తోట రామకృష్ణ కి, సభ్యులకు మరొక్కసారి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంజూరైన పెన్షన్లు తప్ప కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలంలో ఎటువంటి పెన్షన్ విడుదల చేయలేదని వైఎస్ఆర్సిపి జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. పెద్దేవం గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, గ్రామ ఎన్నికల వేళ తోట రామకృష్ణ ఆహ్వానం మేరకు ఇక్కడకు వచ్చి గ్రామమంతా తిరిగి తోట రామకృష్ణ పాలక వర్గాన్ని గెలిపించాలని కోరామని ప్రజలు వై సి పి కి ఓట్లు వేసి గెలిపించారని, గడిచిన ఐదు సంవత్సరాలుగా తోట రామకృష్ణ వారి పాలక వర్గ సభ్యులు గ్రామానికి చేసిన సేవలు, అభివృద్ధి రాష్ట్రంలోనే ఒక మంచి గ్రామంగా తీర్చిదిద్దారు అని భరత్ తెలిపారు. చిన్న గ్రామమైన పెద్ద అభివృద్ధిగా దాదాపు రు.42.44 కోట్ల రూపాయల అభివృద్ధి అనేది రాష్ట్రంలోనే రికార్డు స్థాయి అభివృద్ధి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పాలకవర్గాన్ని అభినందించారు. డైనమిక్ గా ఉండే రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ పెద్దేవం గ్రామం వైస్ ప్రెసిడెంట్ గా, ప్రెసిడెంట్ సర్పంచ్ వెంకట్రావు, పాలకవర్గాన్ని సమన్వయం చేసుకుంటూ రికార్డ్ స్థాయిలో గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. తోట రామకృష్ణ సేవలను విస్తృతం చేసేందుకే పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారనిడాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత రైతులకు మేలు చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు అన్నారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రైతే వెన్నెముక అని చెప్పి ఎన్నికల తర్వాత రైతును వెన్నుపోటు పొడిచిందని ఆయన విమర్శించారు. పార్టీ గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా ఈ పాలకవర్గం కృషిచేసిందని పాలకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు అభినందించారు. పెద్దేవం సర్పంచ్, ఉప సర్పంచ్ వెంకట్రావు, తోట రామకృష్ణ మాట్లాడుతూ.. అందరి సహకారంతో పార్టీ రహితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని సంతృప్తి తమకుందని అన్నారు. . అనంతరం పెద్దేవం గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని, తాళ్లపూడి ఎంపీపీ పోసిరాజును ఘనంగా సత్కరించారు.



# డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శాంతియుతంగా జరుపు కోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ నెల 5వ తేదీన జరిపే డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని తాళ్లపూడి మండలం లో శాంతియుతంగా, ఎటువంటి విద్వేషాలు జరుపకుండా, డిజేలు,తీన్మార్ లు పెట్టి ఎవ్వరికి సౌండ్ పొల్యూషన్ ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని పోలీసు హెచ్చరికలు జారిచేసారు. దీనిలో భాగంగా కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు, ఎస్సై టి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి మండలం లో పర్యటించారు. ప్రతి గ్రామమం లోను జగ్జీవన్ రామ్ విగ్రహాలను సందర్శించి, అక్కడున్న కమిటీ లు తో కలిసి మాట్లాడారు. డా.బాబు జగజీవన్ రాం జయంతి ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరుగ కూడదని కోరారు. కొంతమంది ఆక్టివ్ మెంబెర్స్ ను ఎంపిక చేసి పీస్ కమిటీ గా గుర్తించినట్లు తెలిపారు. మండలం అంతా పోలీస్ నిఘా ఉందని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు.




# సర్దార్ పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరులో సర్దార్ పాపన్న గౌడ్ 316 వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. కొవ్వూరు దొమ్మేరుకు మధ్యలో హైవే రోడ్డు దగ్గర ఉన్న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరు తెలుగు యువత నియోజవర్గ బిసి సంక్షేమ సంఘ అధ్యక్షులుజొన్న బాలకృష్ణ పాపన్న గౌడ్ విగ్రహానికి దండ వేసి ఘనంగా నివాళులర్పించారు. జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక సమానత్వం అణగారిన వర్గానికి ఆత్మ గౌరవం కోసం పోరాడిన దీరుడని ప్రతి ఒక్కరు పాపన్న గౌడ్ సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.



# మద్దూరిలంక గ్రామం లో ఉన్న దళితుల భూములు దళితులకు అప్పగించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం, మద్దూరి లంక గ్రామంలో ఉన్న దళితుల భూములు దళితులకు అప్పగించాలని జై భీమ్ దళిత ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చోళ్ళ రాజు డిమాండ్ చేశారు.గత 50 సంవత్సరాలు కాలం గా దళితుల ఆధ్వర్యంలో పశువుల మేత కోసం15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నామని తెలిపారు. గురువారం మద్దూరు లంక గ్రామంలోని మాజీ సర్పంచ్ ఆకుల వీర వెంకట సత్యనారాయణ, గుమ్మడి రాంబాబు, కప్పల సుదర్శన్, కడియం చిరంజీవిలతో కలిసి ఆక్రమణకు గురైన భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కాలంగా మద్దూరు లంక గ్రామంలోని సర్వేనెంబర్ ఆర్.ఎస్. 32 భూమిని ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి గ్రామంలోని దళితులు పశుగ్రాసం ( మేత ) కోసం 15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నామని తెలిపారు. దళితులకు చెందిన భూమిని పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన ముళ్లపూడి సుబ్బారావు అనే వ్యక్తి నకిలీ పట్టాలు పుట్టించి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.దళితులకు చెందిన భూమిలో జెసిబిల సహాయంతో చెట్లు తొలగిస్తు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సర్వే నంబర్ ఆర్.ఎస్ 32 కు సంబంధించిన 15 ఎకరాల భూమికి 1981 సంవత్సరం నుంచి మద్దూరి లంక గ్రామానికి చెందిన కప్పల సుదర్శన్ అనే వ్యక్తి పన్నులు చెల్లిస్తున్నారని వివరించారు. దళితులకు చెందిన భూమిని అగ్రవర్ణాలకు చెందిన ముళ్ళపూడి సుబ్బారావు అనే వ్యక్తి అక్రమంగా అబ్జర్వ్ చేస్తున్నాడని అతని పై చర్యలు తీసుకొని దళితుల భూమిని దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ కు, ఎం.ఆర్.ఓల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా మద్దూరి లంక గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళితులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించా



# వైభవంగా వీర హనుమాన్ విజయ యాత్ర.








**కాషాయ జండాలతో కలకల లాడిన రంగసాయిపేట.**

**హయగ్రీవ చారి గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ.**

**ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇచ్చిన శ్రీ చైతన్యానంద మహారాజు స్వామి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వీర హనుమాన్ జన్మదినం సందర్భంగా గురువారం సాయంత్రం వరంగల్ నగరంలోని రంగసాయిపేట శ్రీ మహంకాళి దేవాలయ రంగం నుండి వీర హనుమాన్ విజయ యాత్ర వైభవంగా కొనసాగింది. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ వరంగల్ మహానగర్ ఆధ్వర్యంలో కాషాయ జెండాలు పట్టుకున్న హిందువులంతా బైక్ ర్యాలీ నిర్వహించారు. రంగసాయిపేట నుండి ఉరుసు కరీమాబాద్, సాకరాశి కుంట, వరంగల్ పోస్ట్ ఆఫీస్, వెంకటరామ జంక్షన్ నుండి కాశిబుగ్గ, పోచం మైదాన్ ఎంజీఎం మీదుగా హనుమకొండకు ర్యాలీ కొనసాగింది. అదేవిధంగా హైగ్రీవ చారి గ్రౌండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో వేలాదిమంది హిందువులంతా బైక్ ర్యాలీతో ఉత్సాహాన్ని నింపారు. జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధయోగి శ్రీ చైతన్యానంద మహారాజ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడంలో ప్రతి హిందువు ఒక శక్తిగా మారాలన్నారు. వీర హనుమాన్ శక్తి సామర్థ్యాలను భక్తిని సేవను ప్రతి ఒక్క హిందువు ఆచరించాలన్నారు. అనంతరం సమీపంలోని శ్రీ మహంకాళి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీర హనుమాన్ విజయ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఇతర హిందూ సేవకులు ఆకారపు కేశవరాజు, కేశిరెడ్డి జయపాల్ రెడ్డి, ఎలగందుల రాజు, నందాల చందర్ బాబు, శివరాంజి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ర్యాలీ లో ఎక్కడ ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియను పటిష్టంగా చేయాలి.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మే నెలలో ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి హౌస్ లిస్టింగ్ బ్లాక్ (నూదీ) వారీగా మ్యాపింగ్ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు.గురువారం హనుమకొండ నక్కలగుట్టలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ పరిధిలో జనగణనలో భాగంగా చేపడుతున్న హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా కూడా వ్యవహరిస్తున్న కలెక్టర్, మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షించారు.మ్యాపింగ్ ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారు, ఏ విధానాలను అనుసరిస్తున్నారు అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా లోపాలు లేకుండా ఖచ్చితత్వంతో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మ్యాపింగ్ దశ అత్యంత కీలకమని పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను స్పష్టంగా గుర్తిస్తూ, ఎటువంటి సందిగ్ధతలకు తావులేకుండా పటిష్టంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# తాళ్లపూడి మండల పంచాయతిలకు ప్రత్యేకధికారుల నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**









తాళ్లపూడి పంచాయతి సర్పంచ్(పాలకుల) పదవి కాలం ముగియటం తో తాళ్లపూడి మండలం లోని వివిధ పంచాయతీలకు ప్రత్యేకధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. తాళ్లపూడి మండలం లోని పదకొండు గ్రామ పంచాయతీలు ఉండగా నలుగురు అధికారులను ప్రత్యేకాదికారులుగా నియమించారు. తిరుగుడు మెట్ట, వేగేశ్వరపురం గ్రామ పంచాయతీలకు తహశీల్దార్ ఎం.లక్ష్మీ లావణ్య నుఅన్నదేవరపేట, తాడిపూడి, పోచవరం పంచాయతీలకు ఎంపీడీఓ ఎస్.వేణుగోపాలరెడ్డిని, గజ్జరం, తాడిపూడి, బల్లిపాడు గ్రామ పంచాయతీలకు మండల అగ్రికల్చరల్ అధికారిణి జి.రుచితనుమలకపల్లి, పెద్దేవం, అన్నదేవరపేట పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎస్.వీరన్న లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉత్తర్వులు వెలువడ్డాయని జిల్లా పంచాయతీ అధికారిణి శాంతామణి వెల్లడించారు.

# హనుమాన్ జయంతి, అన్న సమారాధన కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు..

**మియాపూర్ నీలగిరి వార్త.**



. గురువారంరోజు హనుమాన్ జయంతి సందర్భంగా సంఘ సేవకులు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ విలేజ్ లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో భక్తి శ్రద్ధలతో స్వామివారలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అలాగే అక్కడి భక్తులతో కలసి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా విఠల్ , శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన “అన్నసమారాధన”కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి హనుమంతుని దీవెనలు ఎల్లపుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రముఖులు, ప్రజలు, భక్తులు ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు

### ప్రభుత్వ లక్ష్యం

### - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 2 నీలగిరి వార్త**

ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక - 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గౌతపూర్ గ్రామ సభలో పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వంలో రెండు సంవత్సరాల మూడు నెలలో ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫథకాల నివేదికకు గ్రామ సభలో వివరించిన ఆయా శాఖల అధికారులు.సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని, ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్చి 9 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే పేరుతో 99 రోజుల కార్యక్రమాన్నికీ స్వీకరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యమంలా కొనసాగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నా0 అన్నారు. ఊరు వాడ నుండి రాష్ట్రస్థాయి సెక్రటేరియట్ వరకు ప్రతి అధికారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రత, అభివృద్ధిలపై పక్కా ప్రణాళిక రూపకల్పన, పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, ప్రజల అవసరాలను గుర్తించడం వాటిని పరిష్కరించడం శరవేగంగా జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ,అభివృద్ధి రెండు కూడా జోడెద్దుల వలె తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 290 కోట్ల మంది మహిళలు ప్రయాణించి, పదివేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 కే సబ్సిడీపైగ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ సంక్షేమ పథకం తీసుకున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అదేవిధంగా మన తాండూర్ నియోజవర్గంలో రవాణా,విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడడమే ధ్యేయంగా ఎమ్మెల్యేగా నేను, గ్రామ స్థాయి మా సర్పంచ్ లు, కౌన్సిలర్స్ అందరూ సేవలందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ సి యు టి హర్ష్ సుధీర్ చౌదరి, ఆర్డీవో అనిత , మండల్ స్పెషల్ ఆఫీసర్ సత్తార్ గారు, ఎఎంసి చైర్మన్ నర్సింలు , మండల పార్టీ ప్రెసిడెంట్ నాగప్ప , సర్పంచ్ సుజన , అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ లో " ఘనంగా హనుమాన్ జయంతి" వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్వీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ లోని మైత్రి నగర్, శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, షాపూర్ నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాయంలో పాటు పలు ప్రాంతాలలో నిర్వహించిన పూజ కార్యక్రమాలకు "బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంజనీ పుత్రుడు హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భక్తి, ధైర్య, శక్తి, సాహసాలకు ప్రతీక ఆంజనేయ స్వామి అని స్వామివారి కృపాకటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో మైత్రి నగర్ హనుమాన్ దేవాలయ చైర్మన్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు గణేష్, కోశాధికారి కృష్ణ, సభ్యులు షణ్ముఖ, నర్సింగ్ రావు, పాండు,జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చందు, ప్రధాన కార్యదర్శి వేణు, అనిల్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు వారాల వినోద్, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీ నారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, రాజ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.






# కార్తికేయ వాజ్‌పాయ్ మొదటి నవల దఅన్ బికమింగ్ కు దలైలామా ఆశీర్వాదం..

### హైదరాబాద్ లో గురువారం ఘనంగా లాంచ్ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

: ఆధునిక జీవితంలో గుర్తింపు , బర్నౌట్ జీవిత అర్థం కోసం వెతకడం గురించిన సంభాషణలు ఎక్కువగా ప్రభావం చూపుతున్న ఈ కాలంలో, మొదటిసారి రచయిత మరియు న్యాయవాది కార్తికేయ వాజ్పాయ్ తన నవల ద అన్ బి కమింగ్ ను హైటెక్ సిటీలోని క్రాస్‌వర్డ్ బుక్‌స్టోర్‌లో ఆవిష్కరించారు . ఈ కార్యక్రమం పాఠకులు, రచయితలు, వృత్తి నిపుణుల నుండి వైవిధ్యమైన సమూహాన్ని ఆకర్షించింది. గుర్తింపు, ఉద్దేశ్యం , స్వయం అవగాహనపై కేంద్రీకృతమైన ఆకర్షణీయమైన సాయంత్రం ఇది. ఈ పుస్తకానికి హిస్ హోలినెస్ దలైలామా స్వామి సర్వోరియానంద రాసిన ముందుమాటలు ఉన్నాయి. ఇవి సమకాలీన జీవితంపై విస్తృత దార్శనిక సంభాషణలో ఈ నవలను స్థానం కల్పిస్తాయి.సాధారణ పుస్తక ఆవిష్కరణ కంటే ఎక్కువగా, ఈ సాయంత్రం వ్యక్తిగత వికాసం, అంతర్గత విచారణ, ముందుగా నిర్వచించబడిన గుర్తింపులను వదిలేయడం అనే భావనపై ఇంటరాక్టివ్ అన్వేషణగా మారింది. చర్చలు ప్రతిబింబనకు డైనమిక్ వేదికను సృష్టించాయి. ఈరోజు వేగవంతమైన ప్రపంచంలో స్పష్టత మరియు అర్థం కోసం వెతికే హాజరీలతో ఈ చర్చలు బలంగా ప్రతిధ్వనించాయి.

ఆవిష్కరణలో మాట్లాడుతూ రచయిత కార్తికేయ వజ్పాయి ఇలా అన్నారు.
ది అన్‌బికమింగ్ అనేది, మన బాధలలో చాలా భాగం భయం, ఆశల వల్ల ఏర్పడిన గుర్తింపులను అంటుకోవడం నుండి వస్తుందనే అవగాహనపై ఆధారపడి ఉంది. ఇది మనల్ని ఒక వ్యక్తిగా పరిమితం చేసే ఏకైక విషయం. కాబట్టి, రూపం లేనివాడిగా, ఆలోచనలు లేనివాడిగా ఉండండి. మీ స్వయం-సృష్టించిన చిత్రం నుండి ఇతరులు మీపై రుద్దిన అవగాహనల నుండి మిమ్మల్ని విముక్తి చేసుకోండి. అన్‌బికమింగ్ అనేది ఒక నిశ్శబ్దమైన తిరిగి రావడం జీవితం దాని ఉద్దేశ్యాన్ని బయటపెట్టేలా అనుమతించడానికి ఆహ్వానం, దానిపై మనం ఒక ఉద్దేశ్యాన్ని రుద్దకుండా. ఆధునిక జీవితంలో అంతర్గత విచారణ చాలా అవసరం. ఇది మనం స్పష్టతతో చర్య తీసుకోవడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో ఉనికి, అవగాహనలో గట్టిగా నిలబడటానికి సహాయపడుతుంది. ఈ సెషన్ పుస్తక సంతకాలతో ముగిసింది, ఇక్కడ పాఠకులు రచయితతో వ్యక్తిగతంగా మాట్లాడే మరియు పరస్పరం ప్రతిస్పందించే అవకాశం పొందారు.
పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా చేత ప్రచురించబడిన ద అన్ బి కమింగ్ ఒక ధ్యానాత్మక నవల. ఇది ప్రముఖ క్రికెటర్ సిద్ధార్థ్ , అతని ప్రయాణాన్ని రూపొందించిన అనుభవజ్ఞుడైన కోచ్ అజయ్ మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధంపై కేంద్రీకృతమై ఉంది. వారి దీర్ఘకాలిక గురు-శిష్య బంధం పరీక్షించబడినప్పుడు, ఇద్దరూ గుర్తింపు యొక్క భ్రమలు, అజ్ఞాతం యొక్క భయం, ఆశల భారాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది. కథనాత్మక కథనాన్ని భావోద్వేగ సత్యం, దార్శనిక విచారణతో మిళితం చేస్తూ, ఈ నవల వారసత్వంగా వచ్చిన స్వయం-రూపాలను వదిలేయడం, ఒకరి మూల స్వభావానికి తిరిగి రావడం అనే కళను ప్రతిబింబిస్తుంది.
కార్తికేయ వజ్పాయి ఒక అనుభవజ్ఞుడైన న్యాయవాది, న్యూఢిల్లీలో ప్రధాన కార్యాలయం కలిగిన లా ఫర్మ్




యజమాని. మాజీ రాష్ట్ర స్థాయి క్రికెటర్ అయిన అతను ప్రస్తుతం లాయర్స్ క్రికెట్ వరల్డ్ కప్‌లో టీమ్ ఇండియా లాయర్స్‌ను ప్రతినిధీకరిస్తున్నారు. అతను ట్రాన్స్‌సెండెంటల్ మెడిటేషన్, క్రియా యోగా, బౌద్ధ గ్రంథాలు, అద్వైత వేదాంత అధ్యయనంలో సుదీర్ఘకాలంగా పాల్గొంటున్నారు.అంతర్గత విచారణపై అతని వ్యక్తిగత ప్రయాణం అతని రచనలో స్పష్టత, నిజాయితీ మరియు అనుభవాత్మక లోతును అందిస్తుంది. ఇది అతన్ని ఆధునిక భారతీయ సాహిత్యంలో ఒక ప్రతిబింబాత్మక ఆలోచనా నాయకుడిగా , ఎమర్జింగ్ వాయిస్‌గా స్థాపిస్తుంది.

# గాజులరామారంలో హర్ష రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు

### మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ శేషగిరిరావు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం మల్లారెడ్డి నగర్ లోని శ్రీ హర్ష ఇన్ఫ్రా మరియు హర్ష రియల్ ఎస్టేట్ ఎండీ శ్రీనివాసరావు (ఎర్ర శ్రీను) ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుక సందర్భంగా వారి ఆఫీసు నందు మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శేషగిరిరావు మహాదేవపురం జనరల్ సెక్రెటరీ సాయి ప్రసాద్ రావడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయడం జరిగింది.భక్తులు కోరిన కోరికలు నెరవేరుస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే దైవం ఆంజనేయస్వామి భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో టీవీ శ్రీనివాస్,పాలవలస రవికుమార్,ఎస్కె అనిల్, సాయన్న, మహేష్, సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బారావు,కస్తూరి బాలరాజు కమలాకర్, తెలంగాణ సాయి, ఎ, రామచంద్రారావు, విజయ్ రాంరెడ్డి ,డి, శ్రీనివాస్,రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక,సమానత్వానికి చిహ్నం

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలంగాణ తొలి రాజు,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా టి పి సి సి జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆ మహానీయుడికి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది అని పదవి కోసం కాదు ప్రజల కోసం పోరాడాలి మనం అందరం సంకల్పం చేద్దాం ప్రజల అభివృద్ధి కోసం,సమానత్వం కోసం,న్యాయం కోసం నిరంతరం కృషి చేద్దాం.సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక వ్యక్తి, అన్యాయానికి ఎదురు నిలబడి రాజ్యాన్ని నిర్మించడం అంటే అది సాధారణ విషయం కాదు.అది ధైర్యం,ఆత్మవిశ్వాసం,ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక పాపన్న గౌడ్ అదే చేసి చూపించారని,ఆయన పోరాటం కేవలంఅధికారానికి కాదు అది సమానత్వానికి,న్యాయానికి,స్వాభిమానానికి చేసిన పోరాటం అని అన్నారు..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రమణ మూర్తి,యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్,కావూరి ప్రసాద్,బలింగ్ గౌతమ్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు,ఏకాంత్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, యాదగిరి గౌడ్,సురేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,వినయ్ కుమార్ పుట్టా,శ్రీనివాస్ గౌడ్,రవి కుమార్



గౌడ్,తాంద్ర రాంచందర్,రాములు గౌడ్,నర్సింహ గౌడ్, యాదయ్య గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..
.

# హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట హనుమాన్ టెంపుల్ వద్దనుండి నిర్వహించిన శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా లికాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై భక్తులతో కలిసి పాదయాత్రలో ఆ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ హనుమంతుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా గాజులరామారం లో హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై ఆ ఆంజనేయస్వామి పూజలో పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ 1 లోని కళ్యాణ తిరుపతి దేవాలయ 18వ వార్షికోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వినోద్ కుమార్, విజయ్, గురుబ్రహ్మం, సుధాకర్, బ్రహ్మం, నాగిరెడ్డి, శంకరయ్య, శివాజీ, రంగా సుబ్బయ్య, వెంకట్ రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ. నసీరుద్దీన్, రాకేష్ జలిగాం, నగేష్, డీజే రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.

### అన్నదానం నిర్వహించిన. పట్లోళ్ల అమరేందర్ రెడ్డి

### గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలం లోని అత్తాపూర్ గ్రామంలో హనుమాన్ మందిర్ లో గురువారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో నందాకిషోర్ గౌడ్,గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున శోభయాత్ర హనుమాన్ మందిరం నుండి ప్రధాన రోడ్డుగుండా యువకులు ఎంతో ఉత్సాహంగా శోభయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకలలో పాల్గొన్నా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని పట్లోళ్ల అమరేందర్ రెడ్డి నిర్వహించారు.శోభయాత్రలో భక్తులు,యువకులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సవంగా శోభయాత్రని నిర్వహించారు.ఈ శోభయాత్రలు ఎలాంటి ఆవాంచ నీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి,ఉపసర్పంచ్ పూలెందర్,శేఖర్,నర్సిములు, అమృతమ్మ,శశికళ,అరుణ,అరుంధ, మల్లేశంగౌడ్,నాయకులు శ్రీరాములు, సాయిగౌడ్,జంగయ్య, గోపాల్,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీ 5 వ,వార్డు సభ

ప్రజల అభ్యర్థన మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకత


వార్డు అభివృద్ధి అవసరాల గుర్తింపు

వార్డు సమస్యల పరిష్కారాలపై చర్చ

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో చోటుచేసుకొని వారిని గుర్తింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా సమస్యలను వార్డు సభలో గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వార్డు సభ ముఖ్య ఉద్దేశమని 5 వ, వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ అన్నారు.గురువారం పట్టణంలోని ఐదో వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభ కు వార్డ్ ఆఫీసర్ పొట్ట చంద్రమౌళి అధ్యక్షత వహించగా జరిగిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా అనేక సమస్యలను గుర్తించడం జరిగిందని ప్రజలు తమ తమ సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రతి పథకాన్ని అమలుతో పాటు పారదర్శకంగా ప్రజలకు అందించేందుకు



వాటి పరిష్కారానికి చర్చ జరిగినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రజాప్రతిని చేరువవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేనావత్ సేవ్య నాయక్ ,వార్డ్ ఆఫీసర్ పొట్ట చంద్రమౌళి, ఆర్పి గాయత్రి అంగన్వాడీ టీచర్ సుశీల, సంధ్య, వార్డు ప్రజలు మకట్లాల్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం

48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు.

సూర్యాపేట పట్టణంలో 48 వ వార్డు కోట మైసమ్మ గుడి వద్ద జరిగిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వలన మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. అలాగే రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా అందజేయడం వలన పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పేదలు రెండు పూటలా భోజనం చేయగలుగుతున్నారని ఆయన అన్నారు. వార్డులో ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ప్రజా పాలన ద్వారా వార్డు ప్రజలకు కొత్తగా రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ నిర్మాణం కోసం 70 గజాలు అంతకన్న ఎక్కువ స్థలము ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకున్నట్లయితే ప్రభుత్వము ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేస్తుందని కాబట్టి స్థలం ఉన్న వాళ్ళు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వార్డులో వీధి దీపాల సమస్య గురించి విద్యుత్ శాఖ అధికారులకు ఆయన లేఖను రాశారు. కార్యక్రమానికి వచ్చిన లైన్ మెన్ కి లేఖ ను అందజేశారు. వార్డు లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి మంత్రాల పద్మ, జవాన్ కొండేటి వెంకన్న, వార్డు అధికారి చిట్టి పాక సువర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర్ల వాసు, పోలా నిరంజన్, పోలా వీరేందర్, చైతన్య, భరత్, దయాకర్, గుండ గాని మహేష్, వెంకటేశ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా హాజరైన మహిళలు వార్డు ప్రజలు

20వ వార్డులో వార్డు సభ

విజయవంతమైన వార్డు సభ

ఇంటింటికి ప్రగతి ప్రణాళిక

పలు ప్రణాళికలపై చర్చ

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా వార్డు సభ కొనసాగుతుందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక 20వ వార్డులో వార్డు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కమిషనర్ పూర్ణచందర్ వ్యవహరించగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం చేస్తూ వార్డు అభివృద్ధి అవసరాలను గుర్తించడం ప్రజల నుండి సేకరించి వాటిని అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో జరుగుతుందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్నశైలజ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజల చేత అభివృద్ధి ప్రణాళికలను చేయడంతో పాటు ప్రజల అవసరాలను సంక్షేమ పథకాలను వినతి పత్రాల ద్వారా గుర్తించినట్లు తెలిపారు. వీటి పరిష్కారం కోసం తాను ప్రభుత్వం కృషి చేస్తుందని పారిశుద్ధ్యాన్ని నిర్మూలించడం కోసం తగు చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజు,



శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మున్సిపల్ అధికారులు రాకేష్ ,వార్డ్ ఆఫీసర్ వెంకటేష్,ఆర్పీ మంజుల, వార్డు ప్రజలు గుర్రం నిరంజన్, సముద్రాల ప్రభాకర్, పాషా , వనం ప్రభాకర్, భాషామహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అదికారులు బాద్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాలి

సూర్యాపేట అభివృద్ది కి కట్టుబడి వున్నాము.

సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరతాం

ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ప్రభుత్వ అదికారులు మరింత బాద్యతతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు వచ్చి , ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక విద్యానగర్ లోని రామలింగేశ్వర ఆలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన జరిగిన వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే వారు మరింత మెరుగ్గా పనిచేయాలని అన్నారు. కొత్తగా ఇల్లు కట్టుకునే వారు మున్సిపాలిటీకి సమర్పించిన ప్లాన్ ప్రకారమే ఇల్లు కట్టుకునే విదంగా టౌన్ ప్లానింగ్ అదికారులు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. వార్డు ఆఫిసర్లకు భాద్యతలను అప్పగించాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్లాన్ లో లేని విదంగా మూడు, నాలుగు అంతస్తులు నిర్మాణం చేసిన తరువాత నోటిసు లు ఇవ్వడం సరైన పద్దతి కాదని తెలిపారు. నిర్మాణం చేయక ముందే గృహ యజమానికి తెలియజేయాలని అన్నారు. మున్సిపాలిటీ ఆదాయం పెంచుకోవాలని, ప్రాపర్టి టాక్స్ లను వసూలు చేయాలని, మున్సిపాలిటీ లో ఖాళిగా వున్న దుకాణాలకు వేలం పాట పెట్టి కిరాయికి ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఎ సెక్రటరీ ని ఇటీవల కలిసి సూర్యాపేట మున్సిపాలిటీ లో చేయవలసిన అభివృద్ది పనుల పై చర్చించానని తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్దికి కావలసిన నిధుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , తాను కలిసి మాట్లాడుతామని అన్నారు. సూర్యాపేట పట్టణం అభివృద్ధి లో వెనకబడి ఉందని అన్నారు. పట్టణంలోని 60ఫీట్ల రోడ్ లో అనేక విద్యాసంస్థలు వున్నాయని, ఆ రోడ్





లో ఆకతాయులు తిరగకుండా పోలీసు విభాగం వారు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఉదయం సాయంత్రం పోలీసు వాహనం వుంచి ఆకతాయులు, మద్యం సేవించిన జులాయిలు తిరగకుండా పోలీసు లు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానికులు మాట్లాడుతూ పట్టణంలో దోమలు ఎక్కువగా వున్నాయని, దోమల నివారణ కు చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ తవ్వకాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ, అడ్డగోలుగా తవ్వకాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రయినేజి తవ్వకాలను కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా పనులు చేయడం వలన మున్సిపాలిటీ కి పర్యవేక్షణ అదికారం లేదని పేర్కొన్నారు.అయిన కాంట్రాక్టర్ ను పిలిపించి పట్టణ ప్రజలకు ముందుగానే తెలియజేసి , పట్టణంలో పర్యటించి, సమస్య తీవ్రంగా వున్న చోట రోడ్లను రిపేర్ చేయించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వుండే విదంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దోమల నివారణ కు అదనంగా దోమలమందు కొట్టే మిషన్ లను కొనుగోలు చేయాలని కమీషనర్ కు సూచించారు.పట్టణంలో వ్యాపారులు రోడ్లను ఆక్రమించడం వలన వాహనదారులు ట్రాఫిక్ కష్టాలు పడుతున్నారని , రోడ్లను ఎవరు ఆక్రమించినా తొలగించాలని, తమ నుండి ఎటువంటి రాజకీయ ఒత్తిడి వుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, పట్టణ సిఐ వెంకట్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,ఇ. ఇ కిరణ్,శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, విద్యుత్ శాఖ అదికారులు పాల్గొన్నారు.

# ఈనెల 4న దేవరకొండలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ విజయవంతం చేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో ఈ నెల నాలుగున ఉదయం 8 గంటలకు రన్ ఫర్ జీసస్ 2026 శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ఐడి సల్మోన్ రాజు తెలిపారు. ఈ ర్యాలీని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సెయింట్ మేరీ హై స్కూల్ వద్ద జండా ఊపి ప్రారంభించనున్నట్లు తెలిపారు.ర్యాలీని విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# జన గణన పై ఆర్డీవో సమీక్ష సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం చేపట్టిన జనాభా జన గణన పై గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవోలు తాసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ గ్రామాల వారిగా కుటుంబ సభ్యుల వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని ఏదైనా రెండు గ్రామాల వివరాలను విలీనం చేయకూడదని అధికారులకు ఆయన ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిబంధనల ప్రకారం ప్రక్రియను తర్వితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రెవెన్యూ ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

వేడుకల్లో పాల్గొని జెండా ఊపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికి ప్రతీకగా ఆంజనేయ స్వామి అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు .భగవాన్ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం దేవకొండ పట్టణంలోని శివాలయం వద్ద నుండి నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హనుమంతుడిలా ధైర్యసాహసాలతో, నిస్వార్థ సేవాభావంతో, అపార సహనంతో జీవించాలని, మనిషిలోని భయాలను జయించి, సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ నేనావత్ సుకన్య సేవ్య నాయక్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,పట్టణ కౌన్సిలర్లు హన్మంతు సాయి చంద్ర,అడ్వకేట్ ఉమామహేశ్వర్ పంగునూరు లింగయ్య, తాడిశెట్టి సుదర్శన్, గుండాల అంజయ్య, నేతాల వెంకటేష్, కర్నాటి సురేష్, వసుకుల సుధాకర్, మహిళా భక్తులు కోలాటాలు భజనలతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీ కొనసాగి జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో స్వామీజీ ప్రవచనాలతో వైభవంగా జరిగింది .



# హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట**

హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని శోభాయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రజలు ప్రతి పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. శ్రీరాముని, హనుమంతుని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో హనుమాన్ విజయోత్సవ దినోత్సవం వెలుగులు నింపాలని, శ్రీరాముని, హనుమంతున్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గండూరి రమేష్, అభయాంజనేయ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఆలయ అర్చకులు దరూరి రామానుజాచార్యులు, దరూరి శ్రీదరాచార్యులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు కారింగుల ఉపేందర్,పర్వతం శ్రీధర్, బైరు విజయ కృష్ణ, సంకరమద్ది మధుసూదన్, పున్నం సందీప్, బిజెపి నాయకులు రంగరాజు రుక్మారావు, చల్లమల్ల నరసింహ, పాండురంగా చారి, ఎల్గూరి రామ్మూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, యామా సంతోష్, శ్రీరంగం రాము, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నేలమర్రి మాజీ సర్పంచ్ జలగం సోమయ్యకు అంతిమ వీడ్కోలు

**నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు జీవించిన కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ కామ్రేడ్ జలగం సోమయ్య**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:మండల పరిధిలోనినేలమర్రి గ్రామంలో తాజ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య కమ్యూనిస్టుగా ,ఎర్రజెండా పేదలకు అండా అని నమ్మిన సిద్ధాంతం కొరకు,కడవరకు జీవించారని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు,గురువారం నేలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య, అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యురాలు పాల్గొని ఈసందర్భంగామాట్లాడుతూ, జలగం సోమయ్య అలియాస్ సుందరయ్యగా పిలువబడిన సోమయ్య నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా నాయకత్వాన్ని వ్యవసాయకార్మికుల కూలి రేట్ల పెంపు కొరకు రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గీసే వాడి కి చెట్టు కావాలని దున్నేవానికి భూమి కావాలని పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాల్లో ముందుండి పోరాడిన వ్యక్తి, సప్పండ వర్గాలహక్కుల కొరకు ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన ప్రతి ఉద్యమంలో సోమయ్య, తనకంటూ ఒక ప్రత్యేకత ఉందన్నారు. 2018 సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది ఊరు అభివృద్ధి కొరకు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా నిలిచారని అన్నారు కడవరకు కమ్యూనిస్టుగా పేదల పక్షాన నికరంగా నిలబడిన కామ్రేడ్ అని అన్నారు వారి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వేల్పుల వెంకన్న, చిరప్పంగి నరసయ్య,మండల కమిటీసభ్యులు చందా చంద్రయ్య, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్,శాఖకార్యదర్శులు బట్టిపెల్లి సుందరయ్య,కొంపెల్లి కోటయ్య, బచ్చలకూర సుధాకర్,జలగం జీడయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లాకమిటీసభ్యులు సురేందర్, మహిళాసంఘం జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూరమంగమ్మ, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.





# రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

**-అంకూర్ ప్రాంతీయ అధికారి కోటేశ్వరరావు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని అంకుర్ ప్రాంతీయ అధికారి కోటేశ్వరరావు అన్నారు. గురువారం మండలపరిధిలోని తిమ్మారెడ్డిగూడెంలో అంకుర్ కంపెనీ యరానా విత్తన క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తెలివైన ఎంపిక విత్తనం లోనే ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించటం మేలు రకమైన విత్తనాల పొదడం ఆలోచన చేయాలన్నారు. అంకుర్ ఉత్పాదనలో సోనం, శ్రీ 101, రవీనా, పద్మ, యరానా తదితర రకాల విత్తనాలను అందిస్తున్నట్లు తెలిపారు. సీజన్ల వారి వాతావరణాన్ని తట్టుకునే శక్తిగల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.గతంలో వాడిన అన్ని రకాల విత్తనాల యొక్క క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించడంతో పాటు రైతులను విత్తన ఎంపికలో చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈకర్యక్రవంలో,డీలర్ చలసాని ప్రసాదరావు, రైతులు రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి నాగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,కానికిరెడ్డి, సుబ్బారెడ్డి, కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

**కవితా రెడ్డి నియామకంతో బీజేపీలో నూతనోత్సాహ**

**సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తాం**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి..**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని పోయి సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు,రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు

**ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన**

**త్వరలోనే కొత్త పథకాలు ప్రారంభం ఇందిరమ్మ జీవితబీమా, ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం టిఫిన్ ఏర్పాటు**

**డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ టి లక్ష్మీనారాయణ"**

**ప్రభుత్వ పథకాలకు అరులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేస్తాం గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామపంచాయతీలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలను నిర్వహించారు.

ఈకార్యక్రమం గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిపిఎం డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ టి లక్ష్మీనారాయణ, ఏపిఎం. కరుణాకర్,ఈసభలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై డిపిఎం, ఏపిఎం, లు గ్రామప్రజలకు అవగాహనకల్పించారు.

ముఖ్యంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, సన్న రకం పత్తి కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల వివరాలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ మండవ వెంకటాద్రి,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రంగౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు,వార్డుసభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# కోదాడలో భక్తిశ్రద్ధలతో వీర హనుమాన్ విజయ యాత్ర.

**ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:కోదాడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో 'వీర హనుమాన్ విజయ యాత్ర' శోభాయమానంగా జరిగింది. శ్రీరంగాపురం ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ యాత్రను మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు.హనుమంతుని ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, బండారు కవితా రెడ్డి, యాద నవీన్, రచ్చ సతీష్, లక్ష్మి, వెంకటేశ్వరరావు,భూమా గణేష్, కనగాల వెంకటరామయ్య,బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాఅనాధవృద్ధాశ్రమంలో వంగవీటి నరసింహారావు వర్ధంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబసభ్యులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల :మండలపరిది .లోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధవృద్ధాశ్రమంలో వంగవీటి నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్సిఎం వంగవీటి నాగరాజు, ఈసందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు బొడ్ల సువర్ణ లక్ష్మి మాట్లాడుతూ, ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అనాధలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి నిర్ణయమని,ఈఅన్నదాన కార్యక్రమం వంగవీటి నరసింహారావు, భార్య పుష్పావతి కుమారుడు గణేష్, కోడలు జ్యోతి మనమరాలు దేవి, భాగ్యవతి, రుద్ర, వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ తోట హైమావతి, కోశాధికారి కొత్త వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సామజిక కార్యకర్త రాయిరాల్ సుమన్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02

మునగాల:కోదాడ నియోజకవర్గం లో నిర్వహించిన గ్రామవార్డ్ సభల్లో ఉన్న ప్లెక్సీ లలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గారి ఫోటో లేకపోవటం విచారకరమైన విషయం అని, ఇది దళితులను అవమానించటమే అని సామజిక కార్యకర్త రాయిరాల సుమన్ అన్నారు. పొద్దున్న లేస్తే మేము దళిత పక్షపాతి అని మొత్తుకునే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఇచ్చే గౌరవం ఇదేనా, కెసిఆర్ కోసం దళితున్ని స్పీకర్ చేసింది దళిత జాతి ని గౌరవించటాకిని కాదు మీ పగకోసమే కాదా, స్పీకర్ గురించి గొప్పగా చెప్పుకునే మీరు మీ పార్టీ నే స్వయంగా ాజ రిజర్వేషన్ లో మార్కెట్ చైర్మన్ గా చేసి, ఇప్పుడు ఇలా అవమానిస్తే ఎలా, ఈ మాత్రం దానికి ఎందుకు పదవి ఇవ్వటం, మా పదవులు మీకు అలంకారాలు, మాకు అవమానాలా, ఇంకా ఎన్ని సార్లు ఎంత కాలం ఇలా అవమానిస్తూనే ఉంటారు,సూర్యాపేట లో మార్కెట్ చైర్మన్ ఫోటో ను ప్రోటోకాల్ ప్రకారం గ్రామ సభ ప్లెక్సీ లో వేస్తె, కోదాడ వేయలేదు ఎందుకు, దళితురాలు అనేనా, ఎందుకు ఇంత కుల వివక్ష, ఎంతకాలం ఈ కుల అహంకారం, దీనికి బాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలి, ప్రోటోకాల్ పాటించంచని వారికీ తగిన బుద్ది చెప్పాలి అని డిమాండ్ చేశారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. గ్రామసర్పంచ్ కుంచం ఇందిరానరసయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 02**

మునగాల: మండలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక గ్రామసభ గ్రామసర్పంచ్ కుంచం ఇంది రానరసయ్య అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా గ్రామసభలో .. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ఆయాశాఖల అధికారులు వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తీసుకోచ్చే నూతన పథకాల వివరాలు తెలిపారు. .. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందిరానరసయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి గ్రామసభలు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు విధిగా పాల్గొన్నపుడే పథకాల అమలుకు సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.నేటికీ నూతన పాలకవర్గాలు ఏర్పడి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి,ప్రజలకు వివరించి భవిష్యత్తులో గ్రామంలో మౌలిక సదుపాయాలు...అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు,గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం,ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు, ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మన సర్పంచ్ చేసే సేవాకార్యక్రమాలు అభినందనీయం అని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను అతితక్కువకాలంలో పరిష్కరించామన్నారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి హరిత, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్,వార్డ్ సభ్యులు, విద్యుత్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,హెల్త్ డిపార్ట్మెంట్ ఆశాలు,అంగన్వాడి ఉపాధ్యాయురాళ్లు, సమభావ సంఘం లీడర్లు. గ్రామపెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ గ్రామాన ప్రజా పాలన గ్రామసభలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 02:**

మునగాల:ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ గ్రామాన ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు,ఈసందర్భంగా మండల కేంద్రంలోని మునగాల గ్రామంలో తహసిల్దార్ వి సరిత, గ్రామంలో మండల ప్రత్యేక అధికారిపాటు భారఖాత్ గూడెం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్. గ్రామసభలకు విచ్చేసి మాట్లాడారు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి పేద ప్రజలకు అందిస్తుందని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామ సభలకు కొన్ని గ్రామాల్లో ప్రజలు లేకుండా అధికారుల నిర్వహించడంతో గ్రామ సభలు వెలవెల పోయాయి మరికొన్ని గ్రామాల్లో అనేక సమస్యలు అధికారుల దృష్టికి రావడం విశేషం అందులో భాగంగా మంచినీటి సమస్య, కోతుల బెడద నివారణ, కుక్కల బెడదకు చర్యలు తీసుకోవాలని అధికారుల, సర్పంచుల దృష్టికి తీసుకొచ్చారు మరికొన్ని గ్రామాల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదని గ్రామసభల్లో అధికారులకు ప్రజలు వెల్లడించారు వీటితోపాటు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించకుండా సంబంధించిన సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామసభల్లో వెల్లడించడం జరిగింది ఆయా గ్రామాల్లో డ్రైనేజి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు అధికారుల, ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకువచ్చారు దీంతో గ్రామాల సర్పంచులు నూతనంగా పదవులు చేపట్టడం జరిగిందని ఒక్కొక్క సమస్యను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాం తెలిపారు.

ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలవద్దనే పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వం.





**వార్డ్ సభకు హాజరైన ఎమ్మెల్యే నాయిని..**

**ఆర్థిక సంక్షోభంలో కూడా ఆగని సంక్షేమ పథకాలు.**

**99 రోజుల ప్రణాళికతో అభివృద్ధిలో కొత్త దశ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ తో కలసి హాజరయ్యారు.కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం వార్డ్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జి డబ్ల్యు ఎం సి పరిధిలో 99 రోజుల ప్రణాళిక ద్వారా చోటు చేసుకుంటున్న అభివృద్ధి, మార్పులను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, గత పాలకుల అప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తోందని చెప్పారు.పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పథకం క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు.మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి, పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లక్ష్యం ప్రజలకు సేవలను వారి వద్దకే తీసుకువెళ్లడమేనని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేస్తూ, ప్రజల నుండి వచ్చిన వినతులను సమయానికి పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. వార్డ్ సభలు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు.

99 రోజుల ప్రణాళిక ద్వారా నగరంలో మౌలిక వసతులు, సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం స్థానికంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి నర్సింహ మూర్తి, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఏ విభాగానికి చెందిన మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల జీవితం ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత మధురమైన దశగా నిలుస్తుందని, ఇక్కడ పొందిన అనుభవాలు, స్నేహాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలిచిపోతాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ బిక్షపతి , సదానందం హరిశంకర్, దాస్, సుచరిత పాల్, శంకర్, సంజీవ్, లక్ష్మీనారాయణ, శివకుమారి తమ సందేశాలలో విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సులభమవుతాయని పేర్కొన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు భవిష్యత్ ప్రయాణంలో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జూనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభ ల నిర్వహణ.

**ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభ ల నిర్వహణ.**
**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.**
**వరంగల్ పరిధి దేశాయి పేట లో నిర్వహించిన గ్రామసభ లో పాల్గొన్న మంత్రి.నూతనం గా 5 కొత్త పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి.శానిటేషన్ నిర్వహణ లో ప్రజల భాగస్వామ్యం అవసరం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తగిన ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించడం ద్వారా సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'ఇందిరమ్మ రాజ్యం' వస్తుందని నమ్మి ప్రజలు తమను గెలిపించారని, ఆ విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నిరుపేదలు, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఈ పథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను కూడా తరచుగా తనిఖీ చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశముందని, దీంతో మహిళలకు మరిన్ని రాజకీయ అవకాశాలు లభిస్తాయని అన్నారు.

పట్టణాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, తడి--పొడి చెత్తను వేరు చేయాలని, శానిటేషన్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని మంత్రి సూచించారు. జీడబ్ల్యూఎంసీ స్వచ్ఛత యాప్‌పై ప్రజల్లో అవగాహన పెంచి వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. వీధి వ్యాపారులు పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తీసుకున్న పలు కీలక నిర్ణయాలను మంత్రి వివరించారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు విస్తరించడం, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మందికి రక్షణ కల్పించడం, కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం వంటి నిర్ణయాలు ప్రజలకు భరోసానిస్తాయని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు విస్తరించడం ద్వారా విద్యార్థుల పోషకాహారం హాజరు శాతం పెరుగుతాయని అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు మోటారు సైకిళ్లు, ట్రైసైకిళ్లు అందజేయడం, పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడం, పట్టణాల్లో మిద్దె తోటలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతోందన్నారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుండటం ఆనందదాయకమని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటికే చేపట్టిన



కార్యక్రమాలను వివరించారు. మార్చి 6 నుండి 15 వరకు శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించామని, వాటర్ ట్యాంక్‌ల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ 6 నుండి జూన్ 12 వరకు చేపట్టబోయే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి,



సమ్మయ్య (అడ్మిన్), ఎంహెచ్ఓ డా. రాజేష్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# టీఎన్జీవోఎస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానం టీఎన్జీవోఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవో సంఘం కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర నిర్మాణంలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను సాధించడమే సంఘం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.ఏ ప్రభుత్వం వచ్చినా, ఉద్యోగుల సమస్యలపై రాజీపడకుండా పోరాడతామని చెప్పారుఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శనం, సహా అధ్యక్షులు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి మహమ్మద్ రియాజ్ పాషా, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులుగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సీశీగ్ కార్మికులను దేవాలయం నుంచి ఇవ్వండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షులు అజ్జ వేణు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC)
రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి
అధ్యక్షులు: అజ్జ వేణు Cell: 9866227934
ప్రధాన కార్యదర్శి: కడారి రాములు Cell: 9848752706
తేది: 2-4-2026

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దేవస్థాన ఈఓ కి, వేములవాడ లో పారిశుధ్య కార్మికులుగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సీశీగ్ కార్మికులను కాంట్రాక్టర్ చే వేతనాలు కాకుండా నేరుగా దేవాలయం ద్వారా వేతనాలు చెల్లించాలని, దేవాలయం ఉద్యోగులుగా గుర్తించాలి అని, జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని, ప్రమాదభిమా సౌకర్యం కల్పించాలని, కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని, దేవాలయం ద్వారా ఐడి కార్డులు ఇవ్వాలి అని కోరడమైనది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు అధ్యక్షులు అజ్జ వేణు నాయకులు వడ్డెపెల్లి లక్ష్మన్ వడ్లూరి కేతవ్వ దేవస్థాన కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరవ్వ లక్ష్మి దేవవ్వ విజయ లక్ష్మి లీల ఫాదా లక్ష్మి శోభ ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావునికి ఘన నివాళులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


-కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు

-పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం

గోల్కొండ కోటపై తెలంగాణ జెండాను

ఎగర వేసిన ధీరుడు శ్రీ సర్దార్

**సర్వాయి పాపన్న గౌడ్**



అణగారిన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ మొదటి స్వరంగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఈ రోజు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని,పాపన్న గౌడ్ గారి త్యాగాలు ధైర్యసాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ లు అన్నారు.బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ హౌరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడని,బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన దీశాలని,మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దేవయ్య,నరేందర్ కొనియాడారుబహుజనుల ఆత్మగౌరవం కోసం ,పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని పాపన్న స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని సమరశీలంగా కొనసాగిద్దామని బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ లు అన్నారు.

# సాంస్కృతిక కళలను కాపాడుకుందాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం రాత్రి సాధు సజ్జన భజనమండలి చందుర్తి కళాకారులచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి చరిత్ర నాటక ప్రదర్శన స్వర్గీయ తిప్పని వెంకట్రాజయ్య గారి జ్ఞాపకార్థం వారి వారసులైన తిప్పని శ్రీనివాస్ ,తిప్పని రవి తిప్పని నరేష్, తిప్పని సురేష్ ,తిప్పని శ్రీధర్ వారి ప్రోత్సాహంతో సాధు సజ్జన భజన మండలి చందుర్తి వారి సౌజన్యంతో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర నాయకులు బొజ్జ కనకయ్య ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాటకంలో పాత్రధారులుగా మర్రి లక్ష్మయ్య, దేవుడు మల్లేశం పులి సత్తయ్య, మేడిశెట్టి రాజు రాజూరి జనార్ధన్ ,షిరిడి మల్లేశం, మరి లక్ష్మణ్ ,మరి సందీప్, దారం నరసయ్య మర్రి శంకరయ్య, అరబ్బీ మల్లేశం, తిప్పని శ్రీనివాస్ వేణు ,మర్రి నికిత మర్రి భుమేష్ ,తిప్పని భుమేష్ ,చింతం వెంకటి ,కోన దేవరజం తదితరులు ప్రదర్శించగా ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ పోతరాజు భారతి-నాగేశం ఉప సర్పంచ్ వేణు, చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య , మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు కత్తి తిరుపతి , మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ సర్పంచ్ బీమారాజు కనుకరాజు మాజీ ఎంపీటీసీ దేవస్వామి మరియు రామన్నపేట గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.







# వేములవాడ తిప్పాపురం గోశాలలో ఆకస్మిక తనిఖీలు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కోడెలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించిన ఈఓ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో తిప్పాపురంలో ఉన్న గోశాలను ఆలయ ఈవో రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గోశాలకు వచ్చే డీసీఎం వాహనంలో లోడ్ చేసి తీసుకువచ్చిన ఎవతీఙ్ఖుస్త్రవ దీఎజూఖుం జఖ్శ్రీవ ఖీవవఎ బ్యాగులను పరిశీలించారు. అందులోని కొన్ని బ్యాగులను తెరిపించి, అందులో ఉన్న పశు గ్రాసాన్ని స్వయంగా చేతులతో తీసి కోడెలకు పెట్టి అవి తింటున్నాయా లేదా, ఆహార నాణ్యత ఎలా ఉందో ప్రత్యక్షంగా పరిశీలించారు.కోడెలకు అందించే ఆహారంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, వాటి సంరక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని అధికారులకు, సిబ్బందికి ఈవో సూచనలు చేశారు. గోశాలలోని షెడ్లు, ఇతర సౌకర్యాలు మరియు వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించారు.అలాగే కోడెల నుంచి వచ్చే పెండను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి జరుగుతుందా లేదా అనే విషయాన్ని కూడా ఈవో తెలుసుకున్నారు ఈ తనిఖీ సందర్భంగా పరివేక్షకులు విజయ్, జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి మరియు గోశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ భీమా పథకం అమలు చేస్తాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో గ్రామసభ, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డ్ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు**











ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం గ్రామ సభ, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్నియహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. చెక్కపల్లి గ్రామం, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో ఆరు గ్యారంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్ళిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల సన్న బియ్యం పంపిణీ చేసి సంవత్సరం అయిన సందర్భంగా అసెంబ్లీ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నం బియ్యంతో భోజనం చేశారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని ప్రకటించారు. ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డు, కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. చెక్కపల్లి- వట్టేముల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని వెల్లడించారు. రూ. 6 కోట్లతో వివరించారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని తిప్పాపూర్ బస్సు స్టాండ్ బరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేసారు. మహాలక్ష్మి కింద ఆర్టీసీ బస్సులో నిన్నటి వరకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలు చేసి రూ. 10ఇందిప్రథమ స్థానంలో ఉన్నాం..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 1303 ఇండ్లు పూర్తి చేసి రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే సర్పంచులు, మున్సిపల్ చైర్మెన్లు, వార్డ్ సభ్యులకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూలు చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామని వెల్లడించారు. రైతు రుణమాఫీ కింద 46,492 మంది రైతులకు రూ. 370 కోట్లు చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు 21,829 మంజూరు చేశామని తెలిపారు. 1,03,537 కుటుంబాలకు ఇప్పటిదాకా రూ. 500 లకే.... 1,76,947 సిలిండర్లు పంపిణీ చేసామనిగృహాజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని తెలిపారు.రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ , ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందజేయనున్నదని వివరించారు. జిల్లాలోని పలు రెసిడెన్షియల్ విద్యాలయాలకు ఇటీవల గీజర్లు అందించామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు, తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టళ్లకు 20 ఫ్రీజర్లు పంపిణీ చేశామని గుర్తు చేశారు. దీంతో విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాయలు, పండ్లు, పాలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని వివరించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలకు తాను, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, మండల అధికారులు తనిఖీ చేస్తున్నారని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత, ఆవరణ పరిశీలిస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంవేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వంగ హారిక ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాగా, గృహ ప్రవేశ వేడుకకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారుకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ రాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, జిల్లా పంచాయతి అధికారి షర్ఫుద్దీన్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, 25 వార్డ్ కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ చెక్కపెల్లి

# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని పోసానిపెట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ మొబులైజేషన్ లో భాగంగా గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉపసర్పంచ్ అంజయ్య, నూతన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగాధర్ సభ్యులు పాల్గొని పిల్లల యొక్క సృజనాత్మకత, ఆట, మాట, పాట సమగ్ర అభివృద్ధిని చూసి పిల్లలను, ఉపాధ్యాయులను అభినందించారు. నూతన విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ రావడానికి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రతి విషయాన్నీ టిఎల్ఎంతో విద్యా భోదిస్తున్నామని ఉపాద్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు జ్యోత్స్న ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు శివకృష్ణ, శ్రీనివాస్, రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.








# జోడు హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం జోడు హనుమాన్ దేవాలయంలో గురువారం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.. అగ్రహారం జోడాంజనేయ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్వేములవాడ మండలం అగ్రహారం లోని శ్రీ జోడాంజనేయ స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని దర్శించుకునేందుకు జిల్లా కలెక్టర్ విచ్చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ వెంకన్న, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్రహారంలోని హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే స్వామివారిని దర్శించుకున్నారు . ఈసందర్భంగా ఆలయ పూజారులు ఎస్పీ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం ఎస్పీ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, పట్టణ సిఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్ ఏఎస్ఐ రాజు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.









# మందమర్రి ఏరియాకు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల బృందం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో గురువారం కేంద్ర పర్యావరణ శాఖ బృందం పర్యటన చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర పర్యావరణ శాఖ సలహాదారుడు తరుణ్ కత్తుల, పర్యావరణ అధికారుల బృందం, సింగరేణి కార్పొరేట్ జి.ఎం పర్యావరణ సైదులు, మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గని పరిసర ప్రాంతాలను అధికారులు సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న కాలుష్య నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. హరితహారం, ప్లాంటేషన్, ట్రావెలింగ్, రోడ్లకు రెండు వైపులా చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్, గనుల పరిసరాల్లో పెరిగిన పచ్చదనాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏరియాలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, గనుల వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేశారు. నీటి శుద్ధి ప్రక్రియ, పునర్వినియోగం పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎస్.డి.టి.సి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పర్యావరణ సమతుల్యత కోసం తీసుకుంటున్న చర్యలను ఏరియా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి వివరించారు. పర్యావరణ నిబంధనల అమలులో మందమర్రి ఏరియా యాజమాన్యం చొరవను కేంద్ర అధికారులు అభినందించారు. ఈ పర్యటనలో ఏరియా అధికారులు ఎస్.ఓ. టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఆర్కే ఓసి మేనేజర్ పంకజ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్సీ లో హెచ్ పివి టీకా కార్యక్రమం ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సదాశివనగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం హెచ్ పివి టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి వంకాయల శిరీష, ఉప సర్పంచ్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్ల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 14-15 సంవత్సరాల వయస్సు గల ఆడ పిల్లలు ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని, ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు టీకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్సా హరీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరాజు, పిహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దొంగతనం కేసులో యువకుడి అరెస్ట్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: దొంగతనం కేసులో యువకుడిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల సిఐ ఎస్. ప్రమోద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. ప్రమోద్ రావు మాట్లాడుతూ గత నెలలో మంచిర్యాల పట్టణ కేంద్రంలో రాజయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగిందని అన్నారు. 8 తులాల బంగారం, 29 తులాల వెండి, 18000 నగదు అపహరణకు గురైనట్లు రాజయ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. గురువారం ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు అపహరణకు గురైన కొంత బంగారంతో యువకుడిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 25వ వార్డులో గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాదాబాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ సంపత్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు కృష్ణవేణి హరీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ఇంటి యజమాని విశ్వనాథ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు



# అనంతపల్లి గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక పాల్గొని సర్పంచ్ చిలుక బాబు గ్రామ సమస్య లు గురించి ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ ల గురించి మాట్లాడటం జరిగింది సర్పంచ్ చిలుక బాబు ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు ఐతం అంజయ్య ఐతం లహరి శ్రీనివాస్ కంబాల లక్ష్మీ మొగ్గయ్య ఎంపీడిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రాధాక్రిష్ణ జిపిఓ లత గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత సిఏ కల్పన ఆశ వర్కర్ యశోద అంగన్వాడి టీచర్ లత అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ స్కూల్ చైర్మన్ ఐతం వైష్ణవి కోశాధికారి పద్మ కార్యదర్శి రేణ మరియు ఉపాధి హామీ మెట్ గసికంటి కనకరాజు చందు శ్రీవర్ధన్ బాలయ్య భూమయ్య స్వప్న లత జ్యోతి పద్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# రుద్రవరం గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక పాల్గొని గ్రామ సమస్య లు గురించి ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ ల గురించి మాట్లాడటం జరిగింది సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి ఉప సర్పంచ్ బెజగం మహేష్, వార్డు సభ్యులు, ఎంపీడిఓ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఆలయంలో సూరిబాబు జయరాణి దంపతుల అన్నదానం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని సుమారు రెండు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద దాతలు మందమర్రి హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నేత బండారి సూరిబాబు జయరాణి దంపతులు మాట్లాడుతూ మందమర్రి మార్కెట్ అభయాంజనేయ స్వామి ఆలయంలో గడిచిన నాలుగేళ్లుగా ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులు చల్లనిదీవెనలతో అందరు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు, ప్రముఖులు, మార్కెట్ వ్యాపారులు, అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 1808 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1808 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర సాయి ఆలయాలవద్ద పేదలకు అన్నార్తులకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా మాదాడి వెంకట్రావు జ్ఞాపకార్థం వీరికుమారుడు మాదాడి మంగారావు మరియు కుటుంబ సభ్యులు చిన్నారి జిలకర అనయ పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని సెంటినరీ కాలనీ వాస్తవ్యులు జిలకర విజయ వెంకటేశం మణికుమార్ ప్రసన్న శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్లిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పొలాస రాజేందర్ పసుల శ్రీనివాస్ సగ్గు రాహుల్ మఠం శివకుమార్ పాల్గొన్నారు





# సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహణ





**ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరు కావడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మిక కర్షక వ్యవసాయ చట్టాలను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వము ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. ఆనాడు బ్రిటిష్ పాలనలో సాధించుకున్న కార్మిక వ్యవసాయ చట్టాలను ఎలాంటి పని గంటలు నిర్ణయించకుండా 14 గంటలు నుండి 16 గంటలు పని చేయించుకుంటున్న బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశంలో కార్మికులు బ్రిటిష్ హయంలో కార్మిక సంఘాలు వాళ్ల అనేక కార్మిక ప్రజల ఉద్యమాల వల్ల సాధించుకున్నటువంటి పని భద్రత పని గంటలు చర్చల ద్వారా భారతదేశంలో ఉన్నటువంటి కోట్లాది కార్మిక రంగం ఆనాడు అనేక పోరాటాలతో కేంద్రంలో ప్రభుత్వంతో 8 గంటల నుండి 12 గంటలు పని చేయాలని నిర్ణయించింది కానీ ఇప్పుడున్నటువంటి బిజెపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం యజమాన్యాలకు తొత్తులుగా నూతన లేబర్ కోడ్లను తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం తో పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని నేడు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మిక రంగం వ్యవసాయరంగం నిర్వహించడానికి నేటి పాలకులు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేదని స్వామి సిఫార్సు ప్రకారం కమిటీ ప్రకారం పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వటం లేదని కేంద్ర ప్రభుత్వము ఇస్టారీతిన అంబానీ ఆదరణకు అనుకూలంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఏప్రిల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అంబానీ ఆదానిలకు అనుకూలంగా చట్టాలను తీసుకురావడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికైనా స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడి కార్మికుల హక్కులను కనీస గిట్టుబాటు ధరలను సాధించుకోవడం జరిగిందని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మరియు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి దేవయ్య సాయిలు ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఏఎస్పీ కార్యాలయంలో నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి ఏఎస్పీ కార్యాలయంలోని పాత ఛాంబర్‌ను ప్రజల సౌకర్యార్థం మరియు కార్యాలయ అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో పునరుద్ధరించడం జరిగింది. ఆధునీకరించిన ఈ నూతన ఛాంబర్‌ను జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారికంగా ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు/భాదితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రశాంతమైన మరియు మెరుగైన వాతావరణం ఉండేలా ఈ మరమ్మత్తులు చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కార్యాలయాలు ప్రజలకు భరోసా ఇచ్చేలా ఉండాలని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అధికారుల పనితీరులో మరింత పారదర్శకత, వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు చేరువగా ఉంటూ వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఆయన వివరించారు. కార్యాలయ ఆధునీకరణ వల్ల అటు సిబ్బందికి, ఇటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహ రెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కామారెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేపీ రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ సారధ్యంలో కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోనీ అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం 6000 డెస్క్ బెంచీలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో, కేజీబీవీ బాలికల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ పాఠశాల ఇలా అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలల్లో 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి కి సౌకర్యవంతంగా ఉండేందుకు, నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో , పైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కె.పి.రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 18.000 మంది విద్యార్థిని విద్యార్థుల కోసం సుమారు 4 కోట్ల రూపాయల వ్యయం 6000 డ్యూయల్ డెస్క్ లు పంపిణీకి సిద్ధం చేశారని, ఈ నెల 4వ తేదీ నుండి విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్వయంగా పాఠశాలకు అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.



# దోమకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి షబ్బీర్ అలీ వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రణాళిక ద్వారా గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య సేవల మెరుగుదల, రహదారుల నిర్మాణం వంటి పలు రంగాల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా రూ.75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తయితే దోమకొండలో మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామసభలో భాగంగా గ్రామస్తులు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. దోమకొండ మండలాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం, ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజా సంక్షేమం కోసం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా మనం ప్రకటించిన “ఆరు గ్యారెంటీలను,చిత్తశుద్ధితో అమలు చేస్తూ, సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ ధ్యేయం. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాము. మరియు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ ఆడబిడ్డల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నాము. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, చీకటి గదుల్లో వెలుగులు నింపుతున్నాము.

?సొంత ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాము. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చే బాధ్యత మన ప్రభుత్వానిది. ?వృద్ధులకు, వితంతువులకు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు, పెన్షన్ అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాము. ?రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా ఎకరాకు 12,000 రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాము. ?సంక్షేమమే కాకుండా, మౌలిక సదుపాయాల కల్పనలో మనం రాజీ పడటం లేదు. రోడ్ల విస్తరణ, విద్యా సంస్థల బలోపేతం మరియు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాము. ముఖ్యంగా మన ప్రాంతంలో మెడికల్ కాలేజీల అభివృద్ధి మరియు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం. అవినీతి లేని పాలనను అందిస్తూ, ప్రతి కార్యకర్తను, ప్రతి పౌరుడిని భాగస్వాములను చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, గ్రామ సర్పంచ్ నరసయ్య,
తిరుమల గౌడ్, పాత రాజు, అనంతరెడ్డి,నర్సింగరావు, సుతారి రమేష్, మధు ఐరేణి సందీప్,పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, దేవరాజ గౌడ్,స్వామి, శ్రీనివాస్, శంకర్ రెడ్డి, శ్రీకాంత్ , పుల్ల బోయిన రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









